

# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 8-11-2025 పేజీలు : 9


వరంగల్, నవంబరు 7:

పౌరసరఫరాల శాఖ రెండేళ్లుగా ఫోర్టిఫైడ్ బియ్యాన్ని జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. అవగాహన లేక కొందరు లబ్ధిదారులు ఫోర్టిఫైడ్ రేషన్ సన్న బియ్యాన్ని నల్ల బజారులో విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో ఆహార భద్రత నుంచి పోషకాహార భద్రత కల్పించాలన్న ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లాలోని రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించింది. అయితే ఇందులో ప్రతి నెలా 5 నుంచి 10 శాతం రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారులు ఫోర్టిఫైడ్ రైస్‌పై అవగాహన పెంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జాతీయ పోషకాహార సంస్థ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. చిన్నారులు, యువకులు, గర్భిణుల్లో 35 నుంచి 50 శాతం రక్తహీనత ఉన్నట్లు జాతీయ కుటుంబ సర్వే నివేదిక పేర్కొంది. ఎలాంటి అపోహలు లేకుండా ఫోర్ట్‌ఫైడ్ రైస్‌ను ఆహారంగా తీసుకుంటే ఈ సమస్యను అధిగమించొచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మహిళలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పురుషులు తీసుకునే మొత్తం ఆహారంలో ఐరన్ వరుసగా 13 మిల్లీగ్రాముల నుంచి 15, 19 మిల్లీగ్రాములు ఉంటుందని అంటున్నారు.

# ఫోర్టిఫైడ్ బియ్యంతో ఆరోగ్యం



- రేషన్‌బియ్యంలో పోషకాలు
- ఆహారంగా తీసుకుంటే పెరగనున్న రోగనిరోధక శక్తి
- రక్తహీనత అధిగమించవచ్చని వైద్యుల సూచన



## రౌడీ సురేందర్ గ్యాంగ్ అరెస్ట్..

### రెండు దేశీయ తుపాకులు, గంజాయి స్వాధీనం

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07,(ప్రజా జ్యోతి):

మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హైదరాబాద్ నగర బహిష్కరణకు గురైన దాసరి సురేందర్ అలియాస్ సూరీతో పాటు ఏడుగురు సభ్యుల ముఠాను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఎనిమిది మంది ముఠా సభ్యులను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మీడియా ఎదుట హాజరుపరిచారు. శాయంపేట పోలీసులు రౌడీ షీటర్ దాసరి సురేందర్ గ్యాంగ్‌ను పట్టుకున్నారు. కొత్తగటు సింగారం క్రాస్ వద్ద ఉదయం వాహన తనిఖీలు చేస్తుండగా, రెండు బైక్‌లపై వస్తున్న ఏడుగురు అనుమానితులను ఆపి పరిశీలించగా, వారి వద్ద రెండు దేశీయ తుపాకులు, మ్యాగజైన్‌లు, లైవ్ రౌండ్ లభ్యమయ్యాయి.

7 లో..







## రాజవరం చిల్పూర్ కేజీబీవీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ప్రారంభం

### ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాశాఖ అధికారి : పింకేష్ కుమార్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) : ఎన్ఎస్ఎస్ మినిస్ట్రీ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీం కార్యక్రమాన్ని 1969 సెప్టెంబర్ 24 గాంధీ శతజయంతి సందర్భంగా స్థాపించడం జరిగింది.

మిగతా 4లో...

# సీతారామ ఉత్సవ కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట నవంబర్ 7 ( ప్రజా జ్యోతి):** అమీనాబాద్ గ్రామంలో శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. సీతారామ ఉత్సవ కమిటీ గౌరవ సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ ఎన్నికలు నిర్వహించారు. శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ నూతన అధ్యక్షులుగా కదారి బీరయ్య,, ప్రధాన కార్యదర్శి వురుగొండ కుమార్, కోశాధికారి బర్రి యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా ముస్కు ఐలయ్య, ఉపాధ్యక్షులుగా నార్లాపురం ఐలయ్య పల్లకొండ తిరుపతి, సహాయ కార్యదర్శి గుండెబోయిన బిక్షపతి, ముఖ్య సలహాదారులు కలకోటి వీరభద్రయ్య. పాలకవర్గ సభ్యులుగా మరాఠి శ్రీనివాస్, మురహరి విజయ్, పోతు వీరన్న, అమడగాని చేరలు, సింగర బోయిన రాజు, కద్దురి రాజు, శీలం రాజు, మరాఠి రాజు, జన్ను స్వామి, ఆర్గనైజర్ లుగా అమ్మ చిరంజీవి, మెడి రమేష్ లును కమిటీ గౌరవ సభ్యులు మురహరి రవి, కదారి సాయిలు, అమ్మ రాజేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన కదారి బీరయ్య మాట్లాడుతూ పార్టీలకు వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ భక్తి భావంతో దేవుని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరిగే విధంగా అందరూ సహకరించాలని మీ సహాయ సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని తెలిపారు. ఈ కమిటీ ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లారెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వెంకటాపూర్ నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి రైతుల సౌకర్యం కోసం భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ,సెంటర్ ఇంచార్జి గంగ్ర కోట సుమలత ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ,సీసీ భీమానాయక్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జి సుమలత తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వివో అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జి సుమలత మాట్లాడుతూ..ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహణ కొనసాగుతుందని అన్నారు. రైతులు పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తిస్తుందని అన్నారు. ఎల్లారెడ్డిపల్లి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్,సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి,ఎర్ర వేణి స్వరూప,గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి,బైకని చిన్న రాజయ్య,బోయిని సుధాకర్, వీరబోయిన సాంబయ్య, గువ్వ వీరస్వామి,వీరబోయిన మధుకర్,మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి,బండి శ్రీనివాస్,మెంతుల దేవేందర్, హమాలీలు,రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తేజపూరితంగా జరిగిన సిఐటియు జిల్లా 4వ మహాసభ

**-కార్మిక రాజ్యం ద్వారానే కార్మికుల జీవితాల్లో మార్పు -దోపిడి శక్తులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు**

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ**




**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 07:** జనగామ: సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు ఉత్తేజ పూరితంగా జరిగాయి కార్మిక రాజ్యం ద్వారానే కార్మికుల జీవితాల్లో మార్పు వస్తుందని ఈ దోపిడి కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ పిలుపునిచ్చారు. పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ నగర్ లో జరిగిన సిఐటియు జిల్లా మహాసభల ప్రారంభ సూచికగా సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ఆవిష్కరించారు సిఐటియు జనగామ జిల్లా వ్యవస్థాపక కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ గారి చిత్రపటానికి యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా సిఐటియు రాపర్తి రాజు కోడిపాక యాకయ్య బి అంజుమ్ వ్యవహరించగా ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వి రమ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల కోట్లదిమంది శ్రామికులు తమ ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్పొరేటు అధిపతులకు ఆస్తులు అందనంత పెరుగుతున్నాయని నేటికీ కోట్లాదిమంది అర్ధాకలితో అలమటిస్తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు స్వాతంత్ర పూర్వం కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరచి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చారని మండిపడ్డారు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వర్గం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని కార్మిక వర్గం ఎర్ర జెండా పై చేయి సాధించుతుందని భవిష్యత్తు ఎర్రజెండాదేనని కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని తెలిపారు జనగామ జిల్లాలో కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ స్ఫూర్తితో జిల్లాలో సిఐటియును అన్ని రంగాలలో విస్తరించేలా నిర్మాణ బలోపేతం కోసం పని చేయాలని కోరారు ఇంకా ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు బి మధు పి శ్రీకాంత్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న ప్రసంగించారు మరియువ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ కార్మిక కర్షక ఐక్యత కోసం పాటుపడతామని సౌహార్ద సందేశం ఇచ్చారుఈ మహాసభలో జిల్లాలోని 12 మండలాల నుండి జనగామ స్టేషన్ఘన్పూర్ పట్టణం నుండి వివిధ రంగాల చెందిన కార్మికుల ప్రతినిధులుగా పాల్గొన్నారు. ఈ మహాసభలో జిల్లా మండల నాయకులుఅన్నేబోయిన రాజు చిట్యాల సోమన్న పొదల నాగరాజు బస్వ రామచంద్రం బూడిద ప్రశాంత్ జోగు ప్రకాష్ గుండెబోయిన రాజు తాండ్ర ఆనందం బత్తిని వెంకన్న నారోజు రామచంద్రం ఎండి మైముద రామ్ దయాకర్ ఎం కుమారస్వామి మల్లేష్ రాజ్ నీల శ్రీనివాస్‌పి రఘు పందుగ రాజారాం కచ్చగళ్ళవెంకటేష్మహేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి మండపంలో వందేమాతర గేయాలాపన



**వరంగల్ సిటీ,నవంబర్ 07(ప్రజాజ్యోతి):** వందేమాతర గేయాన్ని బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకి వందేమాతర గేయాన్ని ఆలపించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఓ నూతన జంట తమ పెళ్లి వేడుకల్లో వందేమాతర గేయాన్ని ఆలపించారు. వివరాలలోకెళితే నగరంలోని రంగశాయిపేటకు చెందిన గోగికార్ శ్రీకాంత్ పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం శ్రీకాంత్ వివాహం వధువు లక్ష్మిసాయి తో మామూనూరు వద్ద గల హెచ్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. అనంతరం వధూవరులు మరియు పెళ్లికొచ్చిన అతిథులు, బంధువులు సామూహిక వందేమాతర గేయాలాపన చేసి దేశభక్తిని చాటారు. ప్రతీ ఒక్కరు హక్కులను పొందినట్లే ప్రాథమిక విధులను అదేశిక సూత్రాలను పాటించాలనే ఉద్దేశ్యంతోనే వివాహ వేడుకల్లో వందేమాతరం పాడించామని పెళ్ళిపెద్దలు తెలిపారు. వివాహ వేడుకల్లో దేశభక్తితో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పలువురు అధికారులు, ప్రముఖులు అభినందలు తెలిపారు.

# వందేమాతరం యువతకు స్ఫూర్తి మంత్రం

**- జిల్లా డీఐఈఓ శ్రీధర్ సుమన్**

**వరంగల్ సిటీ, నవంబర్ 07(ప్రజాజ్యోతి):** వందేమాతర గేయం ఆవిష్కరించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా నవంబర్ 7న జాతీయ గేయాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా నగరంలోని ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గేయాలపాన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో వందేమాతర గేయం స్ఫూర్తి మంత్రంగా పని చేసిందన్నారు. భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తి ప్రదాయకమైన భావాలతో కూడిన వందేమాతర గేయం ప్రజలందరిలో ఐకమత్యానికి దోహద పడిందని అన్నారు. గేయాలాపన అనంతరం వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వందేమాతర గేయం విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, హై స్కూల్ ఇన్చార్జి వాసుదేవులు అధ్యాపకులు వీరేశలింగం, చండీశ్వర్, రాజశేఖర్, భాస్కర్, డాక్టర్ విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి అధ్యాపకులు ప్రోగ్రాం అధికారి శ్రీనివాస రావు, అర్చన, సరోజ,జి శ్రీనివాస్, పీడీ బరుపాటి గోపి మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిద్ధార్థ గురుకులంలో వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట నవంబర్ 7( ప్రజా జ్యోతి):**
చెన్నారావు పేట్ సిద్దార్థ గురుకుల పాఠశాలలో వందేమాతరం గేయం150వవార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 1875లో ప్రముఖ సాహితీవేత్త,దేశభక్తుడు బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన గేయంగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆయన రచించిన ఆనందమఠం నవలలో ఈ గేయం తొలిసారిగా చోటుచేసుకుంది. భారతమాత పట్లఅపారమైనమమకారం,గౌరవంఈగీతంలో ప్రతిబింబిస్తుందని విద్యార్థులు వివరించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అండెం కర్ణాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం భారతీయులలో జాతీయ చైతన్యాన్నినింపినపవిత్రగీతంఅనితెలిపారు.,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి,దేశభక్తినినాదాలతోకార్యక్రమాన్నిఅలరించారు. చివరగా



అందరూ ఏకస్వరంతో వందేమాతరం... వందేమాతరం...! అంటూ దేశభక్తి జ్వాలను రగిలించారు. ఈ కార్యక్రమం లో అండెం కర్ణాకర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్..రిమాండ్ కు తరలింపు

**- గంజాయి మత్తు పదార్థాల వాడకం రవాణా కలిగి ఉండడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించడం జరగదు**

**- గీసుగొండ సిఐ విశ్వేశ్వర్**

**సంగెం,(గీసుగొండ),ప్రజాజ్యోతి:**
భూపాలపల్లి జిల్లాకు చెందిన నేరేడుపల్లి గ్రామనికి చెందిన భోగి నవీన్,రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కటకం కళ్యాణ్ అలియాస్ పాల్ దినాకర్,గీసుగొండ మండల స్థంభంపల్లి గ్రామానికి చెందిన బెంబిరె అరవింద్,బెంబిరె మహేష్ అనే నలుగురు స్నేహితులు గంజాయి మద్యపానం,జల్సాలకి అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాలోచనతో కలిసి హైదరాబాదు దూల్‌పేట్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి సుమారు 145 గ్రాముల ఎండు గంజాయి కొనుగోలు చేశారు. అట్టి గంజాయిని ఎక్కువ ధరకు అమ్మడానికి ధర్మారం గ్రామంలోని ఊర చెరువు సమీపంలో సంచరిస్తున్నప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న గీసుగొండ పోలీస్ సిబ్బంది వారిని పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడం జరిగినది. గంజాయి లేదా ఇతర ఏ రకమైన మత్తు పదార్థాల వాడకం,రవాణా లేదా కలిగి ఉండడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించడం జరగదు. అటువంటి వ్యక్తులపై కేసులు




నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మత్తు మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు వారికి నిరభ్యరంతరంగా తెలియజేయవచ్చు సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు. సిఐ వెంట గీసుగొండ ఎస్సై అనిల్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**కోతుల బారి నుండి ప్రజలను , పంట చేనులను కాపాడాలి**

**ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్**




**చెన్నారావుపేట నవంబర్ 7 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల ఎంపీడీవో కి ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని అన్నారు రోడ్లు, సైడ్ కాలువలు, వీధిలైట్లు , స్మశాన వాటికలు , విలేజ్ పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు గ్రామాలలో అధిక వర్షాల వల్ల దోమలు విపరీతంగా ఉన్నాయని దోమల మందు పిచికారి చేయాలని అలాగే సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసే విధంగా చూడాలని అన్నారు అలాగే గ్రామాలలో కోతులు, కుక్కలు, విపరీతంగా ఉన్నాయని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అలాగే కోతుల వల్ల పంట చేనులకునష్టం జరుగుతున్నదని అన్నారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# శుభానందదేవి అమ్మవారికి కుంకుమ అర్చనలు





**కాళేశ్వరం, నవంబర్ 7. ప్రజాజ్యోతి.** కార్తీకమాసం మాసం సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరముకేశ్వర ఆలయంలో శుక్రవారం స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన భక్తులు గోదావరి స్నానములు ఆచరించి గోదావరి తల్లికి పూజించి దీపాలను వదిలారు. అనంతరం ఆలయంలో అభిషేకాలు చేసారు. అనుబంధ శుభానంద అమ్మవారికి కుంకుమ అర్చనలు చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉసిరిక వృక్షం వద్ద లక్ష వత్తులు వెలిగించి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేసారు.

# నూతనఫలవస్త్రఅలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 7:**రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి శ్వేత రమేష్ గౌడ్ దంపతుల కూతురు చిన్నారి హనున్య శ్రీ నూతన వస్త్ర ఫల అలంకరణ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు బండి శ్వేత-రమేష్ దంపతుల ప్రథమ పుత్రిక హనున్యశ్రీ నూతన ఫల వస్త్రలంకరణ వేడుకలు బంధుమిత్రుల సమక్షంలో జరగగా భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ఏడునూతుల నిశీధర్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. హనన్య శ్రీ వేడుకలకు బండి రమేష్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, బండి సాయిలు గౌడ్, గౌడ సంఘం పెద్దమనుషులు తడుక మల్లేష్ గౌడ్, పొడేటి సుదర్శన్ గౌడ్, మోటపోతుల సంతోష్ గౌడ్, తడుక సతీష్ గౌడ్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండల రాజు ఎర్రం సదాశివుడు తూర్పాటి మల్లేష్ నేరెళ్ల శంకర్ కురాకుల చిన్న మల్లయ్య వాకిటి ముత్యం వాకిటి రాజు అఖిల్ సామల ఉపేందర్ సామల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతర గేయాన్ని ఆలపించిన మేయర్

**వరంగల్ సిటీ, నవంబర్ 07(ప్రజాజ్యోతి):**వందేమాతరం గేయం రచించి 150 వార్షిక వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, సమ్మయ్య, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ రవి కుమార్, జే ఏ ఓ సరిత, సూపరిండెంట్ ఆనంద్, డిఈ లు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**డిప్యూటీ తహసిల్దార్ పద్మజ**

**కొడకండ్ల, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమని కొడకండ్ల మండల డిప్యూటీ తహసిల్దార్ పద్మజ అన్నారు. యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం (మేరా యువభారత్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బ్లాక్ లెవెల్ క్రీడలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహసిల్దార్ పద్మజ పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని నిత్య జీవితంలో క్రీడలను భాగంగా చేసుకోవాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే విద్య, ఉద్యోగ అవకాశాలు సులభతరం అవుతాయని, మానసిక శారీరక దృఢత్వం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని రూపొందించి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యువత క్రీడల్లో అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ బానోతు జాంబ, మై భారత్ వాలంటీర్ బానోతు వీరన్న నాయక్, పెండం చందు అధ్యాపకులు మాలి అశోక్, రవి కుమార్, సూర్య ప్రకాష్, వినయ్ కుమార్, వీరస్వామి, గురు ప్రసాద్, మహేష్, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పంతులుపల్లి పాఠశాలలో సామూహిక వందేమాతరం గీతాలాపన

**నల్లబెల్లి/నవంబర్ 7 ( ప్రజా జ్యోతి ):** వందేమాతరం జాతీయ గీతం 150 ఏళ్ల సంబరాలను పురస్కరించుకొని నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పంతులుపల్లి పాఠశాలలో సామూహిక వందేమాతర గీతాలాపన ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్లకంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమల్ల రాజన్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, మాజీ సర్పంచులు గోనె శ్రీదేవి, ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రాకం విష్ణు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామపెద్దలు బైరి రమేష్, చిట్యాల ఉపేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆవునూరి సుజాత, చిట్యాల కవిత, గ్రామస్తులు ఎరుకల జనార్దన్, శంకర్, మామిండ్ల మోహన్ రెడ్డి, గుండెబోయిన సాంబయ్య, ఊరటి మల్లయ్య, ఊట్కూరి పద్మ, రాధారపు విజయ, పాఠశాల పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ బంకిమ్ చంద్రచటర్జీ 1870ల్లో రచించిన వందేమాతర గీతం భారత స్వాతంత్రోద్యమానికి ప్రేరణగా నిలిచిందని తెలిపారు. ఆ గీతం దేశ ప్రజల్లో దేశభక్తి, ఏకతా భావాన్ని నింపి స్వాతంత్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. నవంబర్ 7, 1875న వ్రాయబడ్డ ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వస్వరాలతో పూర్తి నిడివి గల వందేమాతర గీతాన్ని ఆలపించారని వివరించారు.



# కలెక్టరేట్ లో "వందేమాతరం" గేయాలాపన

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ. సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్షలోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజవరం చిల్పూర్ కేజీబీవీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ప్రారంభం

**ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాశాఖ అధికారి : పింకేష్ కుమార్**

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** ఎన్ఎస్ఎస్ మినిస్ట్రీ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నేషనల్ సర్వీస్ స్కీం కార్యక్రమాన్ని 1969 సెప్టెంబర్ 24 గాంధీ శతజయంతి సందర్భంగా స్థాపించడం జరిగింది .మొదట్లో విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రస్తుతం ఇంటర్మీడియట్ స్థాయి నుండి విద్యార్థులకు అమలు చేయాలనే దిశగా కాకతీయ యూనివర్సిటీలో జనగామ జిల్లాలో మొదటిసారిగా కేజీబీవీ లలో ఆగస్టు 26 2025న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ ఆర్డర్ కాపీస్ ని జనగాం, చిల్పూర్, జఫర్గఢ్, ఘన్పూర్ కేజీబీవీలకు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం కేజీబీవీ చిల్పూర్ రాజవరం లో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాశాఖ అధికారి పి. పింకేష్ కుమార్ విచ్చేసి ఎన్ఎస్ఎస్ లో ఏడు రోజులు చేయవలసిన కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చేయవలసిన పనులు గురించి వివరించారు. మీసేవా సెంటర్లను సందర్శించి కులము, ఆదాయము మిగతా సర్టిఫికెట్స్ ఎలా అప్లై చేయాలో నేర్చుకోవడం, మన విద్యాసంస్థల పరిశుభ్రత, ఇల్లు పరిసరాల శుభ్రత, సమాజ సేవకి ముందుండేలా పనిచేయడం, దగ్గరలోని చిల్పూర్ గుట్ట దేవస్థాన పరిసరాలని శుభ్రం చేయడం, డ్రగ్స్ అభ్యాస్, ఉమెన్ ఎంపవర్మెంట్, సింగిల్ యూస్ ప్లాస్టిక్, శ్రమదానము స్వచ్ఛభారత్ పై నాటికలను ప్రదర్శించాలని, సమాజ సేవలో భాగం కావాలని సందేశాన్ని ఇచ్చారు. "మీ సేవల్ని సమాజానికి అందించి గర్వంగా ఉండండి" అని విద్యార్థులలో ప్రేరణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, జిసిడివో గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ గోవర్ధన్, ఎన్ఎస్ఎస్ అడ్వైజరీమెంబర్ అట్ల రాజు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ప్రోగ్రాం ఆఫీసర్ దివ్య, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులను ప్రాథమిక పాఠశాల దశలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**. ఎంపీడీవో వనపర్తి అద్వైత**

**ఖానాపూర్ 07 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం మంగళ వారి పేట పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శుక్రవారం ఎంపీడీవో వనపర్తి అద్వైత పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సత్ప్రవర్తన, క్రమశిక్షణను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరును అభినందించారు. విద్యార్థులను ప్రాథమిక దశలోనే ఉన్నతంగా తీర్చిదిద్దాలని, మండలంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు అంకిత భావంతో అందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని, గృహ నిర్మాణ ఏఈ నవీన తో పాటు పరిశీలించారు. నిబంధనల మేరకు నిర్మాణ దశలు పూర్తి చేసుకున్న ఇళ్లకు, ఇందిరమ్మ పథకానికి సంబంధించిన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో చేపట్టవలసిన చర్యలపై పంచాయతీ కార్యదర్శి యుగంధర్, కారోబార్ ఐలమల్లుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టి, తొలిసారి గ్రామానికి విచ్చేసిన ఎంపీడీవోకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం వినోద, ప్రతిభ, ఆశాలు సుజాత, రమ, సునీతలు శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నవీన్, మాజీ ఎంపీటీసీ పూల్ సింగ్, మాజీ సర్పంచ్ రమేష్, నాయకులు నాగరాజు, జలగం బాబు, నర్సయ్య,పంతులు, రాజు తదితరులు ఉన్నారు.



# ప్లాటినం జూబ్లీ హైస్కూల్లో వందేమాతర గేయం ఆలాపన



**వరంగల్ సిటీ, నవంబర్ 07(ప్రజాజ్యోతి):** నగరంలోని అబ్బనీ కుంటలో గల ప్లాటినం జూబ్లీ హై స్కూల్ లో (ఆగా ఖాన్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఇండియా సంస్థ) వందేమాతర గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశ ప్రజలందరూ ఒకే సమయంలో ఈ గేయాన్ని ఆలపించాలని సూచించినారు. ఈ సందర్భంగా ప్లాటినం పాఠశాలలోని ఎన్సిసి క్యాడేట్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల బృందం కలసి ప్రార్థన గేయాన్ని ఘనంగా ఆలపిస్తూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని పునరుద్ధరించారు. ఈ గేయ ప్రాముఖ్యతను ఆలపించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జగదీష్ పేచే, వైస్ ప్రిన్సిపాల్ ఉత్తమ్ చటర్జీ, సెక్షన్ హెడ్స్ ప్రసన్నలక్ష్మి, అప్రోతస్వీర్, ఎన్సిసి ఆఫీసర్ బసికే నవీన్ సన్ ఉపాధ్యాయులు మురళీ మనోహర్, అశోక్, విక్టర్ ప్రమోద్, వినోద్, యాసిన్, ఇలియాస్, మంజుల రాణి, ప్రీతి భాటియా, సుమలత, హేమలత, పావని,సింధు, స్రవంతి, ఆమ్రపాలీలత మొదలగువారు పాల్గొన్నారు.

# వందే మాతరం 150 ఏళ్ల సంబరాల్లో భాగంగా సామూహిక గీతాలాపన

**తరిగొప్పుల నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం అక్కరాజుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత రెడ్డి ఆధ్వర్యంలో వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో సామూహికంగా వందే మాతరం గేయాన్ని ఆలపించారు.ప్రధానోపాధ్యాయురాలు సరిత రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని బంకిమ్ చంద్ర చటర్జీ రచించారని, ఇది భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన శక్తివంతమైన గేయమని తెలిపారు. "వందే మాతరం" నినాదం స్వాతంత్ర్య సమరయోధులకు ఉత్సాహం, ధైర్యం, శక్తికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. భారతమాతకు వందనం తెలుపుతూ త్యాగం, సేవ, ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించిన గేయమిదని చెప్పారు. యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు



ఎంతోఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్ కుమార్ లలిత అంగన్వాడీ టీచర్స్ రజిత రమ రేణుక రజిత తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని జాతరలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన ఎన్జీవో కోమల

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 7:** సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల ఎన్జీవో కోమల ఆధ్వర్యంలో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర తిరుమలగిరిలో ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించడానికి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణపురం సీఐ కర్ణాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని గ్రామాలలో బాల్యవివాహాలు జరిగినట్లయితే స్థానిక పోలీసు వారికి తెలియజేయాలని అదేవిధంగా బాలికల అక్రమ రవాణా జరిగినట్లయితే దానికి పాల్పడిన వారిని మరియు వారికి




సహకరించిన వారికి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్సై రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# రాయపర్తిలో సామూహిక వందేమాతర గీతాలాపన

- ప్రజల్లో చైతన్యం కలిగించిన గీతం వందేమాతరం
- ప్రజలలో దేశభక్తిని పెంపొందించిన వందేమాతర జాతీయ గీతాన్ని స్మరించుకోవడం మన బాధ్యత
- ప్రజల్లో దేశభక్తిని ఐక్యతను ప్రతిబింబించే గీతం వందేమాతర గీతం
- తాసిల్దార్ శ్రీనివాస్

**రాయపర్తి నవంబర్ 7 ప్రజా జ్యోతి:** భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రజల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతర గీతం నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయం ముందు వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.ప్రజల్లో దేశభక్తిని నింపిన వందేమాతర గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని అన్నారు. ఆనాటి స్వాతంత్ర యోధుల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతర గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. వందేమాతర గీతం ప్రజల్లో ఐక్యతను పోరాటపటమను త్యాగనిరతిని పెంపొందించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ



సిబ్బంది డిటి శ్రీనివాస్ రెడ్డి ఎంఆర్ఐ చంద్రమోహన్ సంధ్యారాణి, జి పి ఓ లు గ్రామపంచాయతీల కార్యదర్శులు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ సంపూర్ణ మద్దతు ప్రకటించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రాన్ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమేనని రమేష్ వర్మ



అన్నారు.అదేవిధంగా ఐదు శాతం జనాభా ఉన్న ఓసీలు, పదిహేడు శాతం ఉన్న ఎస్సీలు,తొమ్మిది శాతం ఉన్న ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నా, 52 శాతం జనాభా ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఉండాల్సిందేనని, బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి వ్యవస్థాపకుడు ముంజాల బిక్షపతి గౌడ్, ధారావత్ దేవానాయక్,బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురం చెల్పూర్ లో విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్07:** రెండవ శనివారం రోజున 33/11కేవీ గణపురం చెల్పూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నాయి కావున గణపురం సబ్ స్టేషన్ లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు చెల్పూర్ సబ్ స్టేషన్ లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

# నేషనల్ సేవా అవార్డు గ్రహీత రాజేందర్ ను సన్మానించిన

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్07:** గణపురం మండల కేంద్రంలో




అంబేద్కర్ నేషనల్ సేవా అవార్డు పొందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ సంఘాన్ని గత 30 సంవత్సరాల క్రితం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకుపోయి పండుగ వాతావరణం లో ప్రతి కార్యక్రమాన్ని చేసే వారమని జ్ఞాపకాలను గుర్తు చేశారు అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గా శనిగరపు రాజేందర్ చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తాయని అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ నెంబర్ రాసపల్లి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎలుక పెల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లద్యల్ల భిక్షపతి ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షులు దూడపాక పున్నం ఎర్ల సదానందం కుమ్మరి రవి ఇంజపెల్లి రవీందర్ కొంపెల్లి సాంబయ్య పాల్గొన్నారు.

# భద్రాచలంలో గిరి ప్రదక్షణ

**-రామదాసు తిరుపతి**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్07:** శ్రీరామచంద్రుని జన్మ నక్షత్రాన్ని



పురస్కరించుకుని శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసం తేదీ 10 సోమవారం నాడు భద్రాద్రి దేవస్థానము భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు భద్రగిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ భద్రాచల సీతారాముల మరియు శివకేశవుల ఆశీస్సులు అందుకోవాలని శ్రీ రామదాసు భక్తి మండలి చెల్పూర్ వ్యవస్థాపకులు రామదాసు తిరుపతి తెలిపారు.

# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను మండల ప్రజలు విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్07:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని శనివారం ఉదయం 10:30 నిమిషాలకు గణపురం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ,మహిళా నాయకులు,అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు ,యువజన కాంగ్రెస్ నాయకులు. సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రేపాక రాజేందర్ కోరారు.

# విద్యార్థులలో స్ఫూర్తిని నింపిన వందేమాతరం

**-ఎన్ సి.సి అధికారి గుండెల్లి రాజయ్య**




**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 07):**
వందేమాతరానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా, పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ సెంతిల్ రామదురై, పరిపాలన అధికారి రవి సోనహరే ఆదేశాల మేరకు శుక్రవారం జడ్పీహెచ్ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.భాగ్యశ్రీ, ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఎన్సిసి విద్యార్థులచే జాతీయ గీతమైన వందేమాతరం పూర్తి గేయాన్ని మూడు నిమిషాల ఆలపించి మండలకేంద్రంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.చౌరస్తాలో మానవహారం ఏర్పరిచి తహసీల్దార్ సునీత, మండల అభివృద్ధి అధికారి సురేందర్ సమక్షంలో వందేమాతర గీతాన్ని ఆలపించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసినసమావేశంలోఇంచార్జి ప్రధానోపాధ్యాయులు,ఎన్సిసిఅధికారి మాట్లాడారు.వందేమాతరంస్వాతంత్ర పోరాట స్ఫూర్తి గీతమని ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగమన్నారు.వందేమాతరం యొక్క పుట్టుక, దాని యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, పద్మ, లలిత, విజయభాస్కర్, చందర్,ఎండి.మజార్, వేణు, ఎన్సిసి విద్యార్థులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం మన జాతీయ చైతన్యానికి ప్రతీక

**నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ**

**నల్లబెల్లి/నవంబర్ 7( ప్రజా జ్యోతి ):**
వందేమాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు వందేమాతరం గీతాన్ని ఘనంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్. సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ, వందేమాతరం గీతం మన జాతీయ చైతన్యానికి ప్రతీక. దేశభక్తిని, ఐక్యతను ప్రతిబింబించే ఈ గీతం తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా కొనసాగాలని అన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి తహసీల్దార్ ముప్పు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.




# రెడ్డి గుడిలో శివపార్వాతుల కళ్యాణం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్07:**గణపురం మండల కేంద్రం లో శ్రీ నాగ లింగేశ్వర స్వామి రెడ్డి గుడి దేవాలయం కాకతీయుల కళాక్షేత్రం 9వ తారీకు ఆదివారం రోజున శివపార్వతుల కళ్యాణం సాయంత్రం 6:30 కు అంగ రంగ వైభవంగా జరగబోతుంది స్వామివారి కల్యాణ పత్రిక గణపురం అన్ని ఆలయాల్లో శుక్రవారం ఆహ్వానించడం జరిగింది ఇట్టి కళ్యాణానికి దాతలు మూటపోతుల రవీందర్ సరిత దంపతుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని ఎంతో కనువిందుగా నిర్వహించడం జరుగుతుంది కళ్యాణ అనంతరం 7:30 కు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించుకుంటున్నాము కావున ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై నాగలింగేశ్వర స్వామి కృపకు ప్రాత్రులు కాగలరు.



# రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయాలి

**- బొల్లం రామ్ కుమార్ - జాతీయ మాల మహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు**

**- రాజ్యాం గాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారన్నారు**

**- పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి**

**రాయపర్తి నవంబర్ 7 ప్రజా జ్యోతిః**
రాజ్యాంగ హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి అని జాతీయ మాలమహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం రామ్ కుమార్ అన్నారు. శుక్ర వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలో మాల మహానాడు రాయపర్తి మండలము, కేశవపురం గ్రామం లో మండల అధ్యక్షులు ఉబ్బని సింహాద్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోల్లం రాము కుమార్ పాల్గొనిపాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రాకేష్ ఎనమాల, రాయపర్తి మండల అధ్యక్షులు ఉబ్బని సింహాద్రి తో కలిసి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారు అని రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రయత్నించారూ అని, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారు, అలాంటి వారిని శిక్షించాలని అన్నారు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయస్థాయిలో మాల, మహార్, అనుబంధ కులాల సర్వోముఖ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎనమాల రాకేష్మాట్లాడుతూ.శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురస్ సమీక్షించాలి.ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలి.ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి .దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉబ్బని నరసింహ, మద్దెల కొమురయ్య,చీపురు సారయ్య, ఉబ్బని ప్రసాద్, చీపురు ఆగమల్లు, చెదలు బిక్షపతి,గోనే సురేందర్, మద్దెల శ్రీను,గునిగంటినాగయ్య,చీపురు జంపయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



# బుగులోని వెంకన్న సన్నిధిలో భారత స్కాట్స్ ఆండ్ గైడ్స్ జెండా ఆవిష్కరణ

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 7:**
రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా సింగరేణి స్కాట్స్ అండ్ గైడ్స్ భక్తులకు వారి సేవలను అందించారు.అయితే శుక్రవారం భారత స్కాట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా జాతర ప్రాంగణంలోని స్థంభం చెట్టు దగ్గర భారత్ స్కాట్స్ ఆండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కే. క్రాంతి కుమార్ హాజరు కాగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి.శ్రావణ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు.వారితో ఉన్న సిబ్బంది జెండాకు సెల్యూట్ చేస్తే స్కాట్స్ ఆండ్ గైడ్స్ గీతాన్ని ఆలాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఘన్పూర్ సీఐ కరుణాకర్ రావు,రేగొండ ఎస్సై కె.రాజేష్,జాతర ఈవో బిల్లా శ్రీనివాస్,జాతర చైర్మన్ గంగుల రమణా రెడ్డి,భారత స్టేట్స్,గైడ్స్భూపాలపల్లిఏరియా ఇన్చార్జ్ డి.సంజీవరావు,సింగరేణి నాయకులువి.శ్రీనివాసరావు,కే.రాజమొగిలి,రేణుక,టి.స్వామి,ఎస్ .తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్

**రాయపర్తి నవంబర్ 7 ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు శుక్రవారం క్రీడా పోటీలు హెూరా హెూరిగా కొనసాగా యి. ఈ క్రీడా పోటీలలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత పర్యవేక్షించారు.అథ్లెట్స్ లో భాగంగా అండర్ 17 విభాగంలో 1500 మీటర్ల రన్నింగ్ లో రాయపర్తి పాఠశాల చెందిన విద్యార్థి మన్విత మొదటి స్థానం, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీయ స్థానం, ధర్మసాగర్ పాఠశాల చెందిన ధరణి తృతీయ స్థానాన్ని సాధించారు. అండర్ 19 విభాగంలో సిహెచ్ చరిష్మా ప్రథమ స్థానం, మడికొండ,పి కీర్తిజోష్నా ద్వితీయ స్థానం మహబూబాబాద్, తృతీయ స్థానం వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు, 200 మీటర్స్ అండర్ 14 విభాగంలో కీర్తన ఆత్మకూర్ ఫస్ట్ ప్లేస్, జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,శ్రీహర్ష హసంపర్తి తృతీయ స్థానం సాధించారు. అండర్ 17 విభాగంలో చందన శ్రీ మడికొండ ఫస్ట్ ప్లేస్, అనిత రాయపర్తి సెకండ్ ప్లేస్, నిక్షిత ధర్మసాగర్ థర్డ్ ప్లేస్, అండర్ 19 విభాగంలో పి.అశ్విని మహబూబాబాద్,సుష్మ మడికొండ వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు.100 మీటర్స్ అండర్ 14 విభాగంలో ఏ మేఘన దుగ్గొండి ఫస్ట్ ప్లేస్, బి జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,అండర్ 17 విభాగంలో ఏం చందన శ్రీ ఫస్ట్ ప్లేస్ మడికొండ, జి అంజలి నరసింహులపేట సెకండ్ గెలుపొందారు. అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్ ఫస్ట్ ప్లేస్ హిందూ రాయపర్తి సెకండ్ ప్లేస్ గెలుపొందారు. బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో విన్నెర్స్ పరకాల, రన్నర్స హసంపర్తి,అండర్ 19 విభాగంలో విన్నర్స్ పరకాల,రన్నర్స్ మహబూబాబాద్ గెలుపొందారు, చెస్ అండర్ 14 రన్నర్ విభాగంలో విన్నర్స్ రాయపర్తి, రన్నర్ష్ హసంపర్తి,అండర్ 17 విభాగంలో విన్నర్స్ తొర్రూర్, రన్నర్ నరసింహులపేట గెలుపొందారు. క్యారం అండర్ 14 విభాగంలో మహబూబాబాద్ మొదటి స్థానం, హసంపర్తి రెండవ స్థానం, అండర్ 17 విభాగంలో పరకాల మొదటి స్థానం, తొర్రూర్ రెండవ స్థానం గెలుపొందారు. వాలీబాల్, హ్యాండ్ బాల్, కోకో, కబడ్డీ, లాంగ్ జంప్, మొదలైన క్రీడలు పిటి పిడిలా, సమక్షంలో హెూరాహెూరీగా కొనసాగుతున్నాయి.



# దేవాదుల కెనాల్ మరుమతులు చేపట్టాలి

**మరణించిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా కి డిమాండ్**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**




**భీమదేవరపల్లి: నవంబర్ 7, (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశాన్ని తొందరగా తేల్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో భీమదేవరపల్లి మండలంలో అత్యధికంగా 42 శాతం వర్షపాతం కురిసి తీవ్ర పంట నష్టం జరిగిందన్నారు. వరద ప్రభావంతో ధర్మసాగర్ నుండి భీమదేవరపల్లికి వచ్చే దేవాదుల కెనాల్ అక్కడక్కడ కూలిపోయి నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రాష్ట ప్రభుత్వం స్పందించి దేవాదుల కెనాల్ కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కోరారు. అధికారులు పంట నష్టం పై సర్వే సరిగా చేయడం లేదని తెలుస్తోందని, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టంపై సమగ్ర సర్వే చేసి రైతులకు పంట నష్టం అందేలా చూడాలన్నారు. తుఫాను ప్రభావంతో వరదలో కొట్టుకుపోయి చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా కాకుండా 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సిపిఐ మద్దతుగా నిలుస్తుందన్నారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి సంవత్సరం మీద 9 నెలలు కావస్తుందన్నారు. ఇంతవరకు ఎన్నికలు నిర్వహించకపోవడం 73, 74వ రాజ్యాంగ సవరణలకు విరుద్ధమని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. 100 శాతం పేదరికాన్ని నిర్మూలించిన కేరళ మోడల్ ను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదరి శ్రీనివాస్, కర్ర బిక్షపతి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ ఆల్టి ట్యూడ్ హైస్కూల్లో వందేమాతరం 150 ఏండ్ల సంబరాలు

**స్వతంత్ర సమరంలో కోట్లాది భారతీయుల గుండెల్లో ధైర్యం నింపిన ఈ గీతం**

**పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**



**ఎల్కతుర్తి నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధుల గుండెల్లో జ్వాల రేపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం గేయాన్ని ఆలపించి, దేశభక్తి గీతాలు, నృత్యాలు, వక్తృత్వ పోటీలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలతోవేడుకలనుమరింతవిశిష్టంగాతీర్చిదిద్దారు. పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర చట్టర్జీ రచించిన వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచింది. ఇది కేవలం గేయం కాదు,మన సురాజ్యానికి స్ఫూర్తి మంత్రం. స్వాతంత్ర్య సమరంలో కోట్లాది భారతీయుల గుండెల్లో ధైర్యం నింపిన ఈ గీతం ప్రతి విద్యార్థి హృదయంలో దేశభక్తిని నింపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రే తిరుపతి, ఉపాధ్యాయులు ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లావణ్య, మమతా, కవిత, శ్వేత, కావ్య, అనుష, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య**



**ఏటూరు నాగారం నవంబర్ 07 ప్రజా జ్యోతి :** నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలినీ టిడిపిమండలపార్టీఅధ్యక్షుడుఅన్నమయ్య అన్నారు. మండలంలోని కొండాయి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సి కాలని నీ శుక్రవారం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అన్నమయ్య మాట్లాడుతూ సుమారుగా గత ఆరు ఏడు నెలల నుంచి వర్షాల ప్రభావం విపరీతంగా ఉండటం వలన కొండాయి గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన అంబాల శంకరయ్య ,బతుకమ్మ ఇల్లు కూలడం జరిగింది వారికి సుమారుగా 5 లక్షల వరకు నష్టపరిహారం జరిగింది వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు ప్రాణ నష్టం నుంచి బయటపడ్డారు వారి కనీసం తినడానికి తిండి లేని పరిస్థితి కూడా ఉంది వారు ఎక్కడ ఉండాలో తెలియలేని పరిస్థితిలో ఉన్నారని వారు అన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# రౌడీ సురేందర్ గ్యాంగ్ అరెస్ట్

**రెండు దేశీయ తుపాకులు, గంజాయి స్వాధీనం**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07,(ప్రజా జ్యోతి):** మోస్ట్ వాంటెడ్ క్రిమినల్, హైదరాబాద్ నగర బహిష్కరణకు గురైన దాసరి సురేందర్ అలియాస్ సూరీతో పాటు ఏడుగురు సభ్యుల ముఠాను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఎనిమిది మంది ముఠా సభ్యులను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మీడియా ఎదుట హాజరుపరిచారు. శాయంపేట పోలీసులు రౌడీ షీటర్ దాసరి సురేందర్ గ్యాంగ్‌ను పట్టుకున్నారు. కొత్తగటు సింగారం క్రాస్ వద్ద ఉదయం వాహన తనిఖీలు చేస్తుండగా, రెండు బైక్‌లపై వస్తున్న ఏడుగురు అనుమానితులను ఆపి పరిశీలించగా, వారి వద్ద రెండు దేశీయ తుపాకులు, మ్యాగజైన్‌లు, లైవ్ రౌండ్ లభ్యమయ్యాయి. **గ్యాంగ్‌లో అరెస్టైన వారు:** సురేందర్ ఏ సూరి ఏ మొయిన్ (39, డ్రైవర్, భీమారం), సామ్రాజ్ శ్రీ చక్రి (23, విద్యార్థి, ములుగు),చుంచు రాహుల్ (20, డెలివరీ బాయ్, భీమారం),నమిండ్ల శివమణి (21, విద్యార్థి, కోమటిపల్లి), రౌతు శివ వైభవ్ (20, కుక్క ట్రాన్స్‌పోర్టర్, భీమారం),సామ్రాజ్ క్రాంతి (23, విద్యార్థి, ములుగు),ఏనుగల నితిన్ (24, విద్యార్థి, ములుగు),ఆదిత్య కుమార్ ఠాకూర్ (33, కేర్‌టేకర్, గచ్చిబౌలి). **పరారీలో ఉన్నవారు:** తరుణ్, ప్రదీప్, సాయి లక్ష్మీ ఏ సాయి శివ, లోఖి, రవితేజ. **స్వాధీనం చేసిన వస్తువులు:** రెండు దేశీయ పిస్టల్స్, ఒక లైవ్ రౌండ్, ఐదు సెల్‌ఫోన్లు, రెండు బైక్‌లు, ఒక స్కూటీ. గంజాయి సేవ చేసినట్లు తేలింది. నిందితులు మద్యం, గంజాయి సేవిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. యూరిన్ టెస్టుల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. సురేందర్‌పై 40కిపైగా కేసులురౌడీ షీటర్ సురేందర్‌పై హత్య, అత్యాచారం, దోపిడీ, దొంగతనం తదితర 40కిపైగా కేసులు నమోదయ్యాయి. గతంలో పీడీ చట్టం కింద మూడు సార్లు నగర బహిష్కరణకు గురయ్యాడు. ప్రతీకార దాడి కోసం కుట్రమాందారిపేటలో లారీ డ్రైవర్‌ను బెదిరించి, పెట్రోల్ పంపులో ఉచితంగా ఇంధనం నింపుకున్న ఘటనలోనూ వీరే ఉన్నారని పోలీసులు చెప్పారు. ఇటీవల జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత సురేందర్ తన గ్యాంగ్‌తో కలిసి ప్రత్యర్థులపై దాడి చేయాలని, పెట్రోల్ పంపులు, క్రషర్‌ల వద్ద వసూళ్లు చేయాలని ప్రణాళిక రచించినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరచగా, పరారీలోఉన్నవారిని పట్టుకునేందుకు గాలింపు కొనసాగుతోంది. మీడియా సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధు సూదన్, శాయంపేట సీఐ రంజిత్ రావు ఉన్నారు.

# గబ్బెట యాకమ్మను పరామర్శించి ఆర్థిక సహాయం

**ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్ 7 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన గబ్బేట యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోగ, వారిని పరామర్శించి, శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట కొమురయ్య, చేన్నంగి, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో వందేమాతరం సామూహిక గీతాలాపన

- యువతతో దేశ పునర్నిర్మాణం
- ఆర్టీసీ ఆత్మకూరు కంట్రోలర్ పసునూరి రవీందర్
- సామాజిక ఉద్యమ కెరటం జన్ను కిరణ్ కుమార్

**ఆత్మకూరు, నవంబర్ 07 (ప్రజాజ్యోతి):** మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా వందేమాతర గీతాన్ని సామూహికంగా గానం చేశారు. మండల కేంద్రంలోని టీఎస్ ఆర్టీసీ కంట్రోలర్ పసునూరి రవీందర్ సామాజిక ఉద్యమ కెరటం జన్ను కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామూహిక జాతీయ గీతాలాపన చేయడమంటే మనమంతా కలిసి మెలిసి జీవించాలి ,లౌకికతత్వ భారత్ ను చెక్కు చెదరనియకుండా చూడడం కోసం ప్రతిన చేయడమే అవుతుందని, దేశ స్వావలంబన ఆర్థికాభివృద్ధి, యువతతో దేశ పునర్నిర్మాణం, మత సామరస్యాన్ని పకడ్బందీగా పునః ప్రతిష్టించడం చేయాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధిస్తూ దేశం ఐకమత్యంగా వర్ధిల్లే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జాతీయ గీతాలాపన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి మహేందర్ ,పెరుమాండ్ల ప్రభాకర్, సముద్రాల సాంబయ్య, భయ్యా రాంబాబు, విద్యార్థినీ, విద్యార్థులు మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరానికి 150 ఏళ్లు

**పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్**

**భీమదేవరపల్లి: నవంబర్ 7 ( ప్రజా జ్యోతి):** వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించాలని ఆదేశాల మేరకు గట్లనర్సింగపూర్ గ్రామం లో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల యందు పిల్లలతో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాల్గొనడం జరిగింది. పృథ్వి గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు ఈ నెల 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు యాదాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. వందేమాతరం రచించిన బంకించంద్ర ఛటర్జీ జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్' లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనేసాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభాధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ కార్యదర్శి మధు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పూర్ణచందర్ , బీజేపీ నాయకులు మొలుగు సంపత్, బోనగిరి రాంబాబు, పాపారావు,ఉదయ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్‌లో వందేమాతరం కలెక్టర్ తో పాటు పాల్గొన్న అధికారులు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07,(ప్రజా జ్యోతి):** బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్నిఆలపించారు.దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు హనుమకొండలో ర్యాలీ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 07,(ప్రజా జ్యోతి):** హనుమకొండలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం 150 ఏళ్ల జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద అందరూ కలిసి వందేమాతరాన్ని ఆలపించారు. జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరంను పూర్తి ఆరు చరణాలతో అందరూ గానం చేయాలి, ప్రతి భారతీయుడు వందేమాతరంను గర్వంగా పాడాలి అని అన్నారు.మాజీ మేయర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ మైనారిటీల ప్రసన్నత కోసం వందేమాతరంలోని దేవి దుర్గమ్మ, భారత్ మాత అంశాలు ఉన్న చరణాలను తొలగించిందని తెలిపారు. ఇప్పుడు ప్రతి భారతీయుడు వందేమాతరం యొక్క అసలు అర్థం తెలుసుకుని గర్వపడాల్సిన సమయం వచ్చింది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి,




భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, జనగాం జిల్లా అధ్యక్షులు సౌడా రమేశ్, ములుగు జిల్లా అధ్యక్షులు బాలరాం నాయక్, వందేమాతరం రాష్ట్ర సహ-సంయోజకులు రాజమౌళి గౌడ్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు రాజయ్య యాదవ్, మరియు దొంతి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ , వన్నాల వెంకటరమణ, ఇతర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం దేశభక్తికి ప్రతీకమానవహారంలో వందేమాతర గీతం ఆలపించారు

**-మన స్వతంత్ర సమరయోధులలోఆత్మవిశ్వాస త్యాగస్ఫూర్తి-ఈగీతం ప్రతి భారతీయుడికి గర్వకారణం**

**-ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వందేమాతరం గీతం మానవహారంలో ఏర్పడి ఆలపించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..మన స్వాతంత్ర్య సమర యోధులలో ఆత్మ విశ్వాసాన్ని, త్యాగస్ఫూర్తిని రగిలించిన ఈ గీతం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకొని మానవ హారంలా నిలబడి వందేమాతరం గీతాన్ని ఉత్సాహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కూడలి మొత్తం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.కార్యక్రమాన్ని స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎల్కతుర్తి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని దేశమాతకు వందనం చేశారు.వందేమాతరం గీతం150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం పట్ల పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు.



# డిగ్రీ కళాశాలలో వందేమాతర గేయం సామూహిక ఆలాపన

**ఏటూర్ నాగారం నవంబర్ 07 ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉదయం 10:00 గంటలకు సామూహికంగా అధ్యాపకులు మరియు విద్యార్థులు గేయాన్ని ఆలపించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్,బి .రేణుక మాట్లాడుతూ బంకించందర్ చటర్జీ ఆనంద్ మట్ అనే నవలలో ఈ గేయాన్ని రాశారని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఒకటి చేసినది ఈ గేయం అని వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్, పి .జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, భాస్కర్, భారతి శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజన్న క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవ శోభ

**- భక్తి శ్రద్ధలతో దీపారాధన- అలరించిన భక్తి గీతాలు, భజనలు**



**వేములవాడ, నవంబర్ 07, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 16వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావ్ గట్టు గౌతమ్, కంఠం చైతన్య, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# వందేమాతర. గీతం ఆలాపన




**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. ఏడు. (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలో. బిజెపి .మండల. అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో. బి.జె.పి. పార్టీ .పిలుపులో .భాగంగా. వందేమాతరం గీతం. 150. సంవత్సరాలు. ఆవిర్భావం. సందర్భంగా. గీతాలపన. చేశారు. ఈ కార్యక్రమంలో. బి.జె.పి .నాయకులు. ప్రజలు. అధిక .సంఖ్యలో .పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో వందేమాతర గేయం

**ముస్తాబాద్ నవంబర్ 7(ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో పోతుగల్ ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ గీతాంజలి డాక్టర్ ఆఫీజా సూపర్వైజర్లు ఆధ్వర్యంలో వందేమాతర గేయం పాల్గొన్నారు , గేయం వందేమాతరం రచయిత శ్రీ బంకించంద్ర చటర్జీ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆవరణలో వందేమాతర గేయాన్ని ఆలపించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతాంజలి, డాక్టర్ అఫ్ఫిజ వైద్య బృందం ఏఎన్ఎం లు ఆశాలు సిబ్బంది పాల్గొన్నారు.



# నెక్కొండ మార్కెట్ యార్డ్‌కు రూ. 1.83 కోట్లు మంజూరు

**-కవర్‌షెడ్ పక్కన సిసి రోడ్డు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు విడుదల**



**నెక్కొండ, నవంబర్ 7, (ప్రజా జ్యోతి):** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కీలక పరిపాలనా మంజూరును జారీ చేసింది. మార్కెట్ యార్డులో సదుపాయాలను మెరుగుపరచడానికి వీలుగా, కవర్‌షెడ్ పక్కన సీ.సీ. రోడ్డు, నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 183.00 లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. సి.సి. రోడ్డు నిర్మాణానికి రూ. 99.00 లక్షలు ,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 84.00 లక్షలు. ఈ నిధులను నెక్కొండ మార్కెట్ కమిటీ వద్ద అందుబాటులో ఉన్న 'నూతన పనుల' నిధుల నుండి 2025-26 ఆర్థిక సంవత్సరంలో వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల మంజూరుతో మార్కెట్ యార్డులో సదుపాయాలు గణనీయంగా మెరుగుపడనున్నాయి, తద్వారా రైతులకు మరింత సౌకర్యవంతంగా తమ పంట ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల కోసం స్థానిక ఎమ్మెల్యే చేసిన విశేష కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా కృషి చేసినందుకు ఆయన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే ఈ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, ఇది నెక్కొండ రైతాంగానికి ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని రావుల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే చొరవతో రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-నవంబర్ 10 వరకు శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలు అందించాలి**

**-ప్రతిరోజు గంట నుంచి రెండు గంటల సమయం విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపు పై దృష్టి**

**-పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఉండేలా చూడాలి**

**-5% పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఫుడ్ ఇన్స్ పెక్టర్ లచే ఆకస్మిక తనిఖీ**

**-విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-07:** ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100% పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు. పాఠశాలల తనీఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్ పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.